వేగుచుక్క

# అనాథ విద్యార్థులను ఆదుకోవాలి.





## వియం హెూంలో జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి.

## ముఖ్యమంత్రికి బాలల హక్కుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి.

**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్:**

సరూర్ నగర్ మండలంలోనీ కొత్తపేటలో ఉన్న విక్టోరియా మెమోరియల్ హెూం(వియం హెూం)లో అనేక ఏళ్లుగా తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలు పదవతరగతి వరకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చదువుతున్నారు. ఐతే పదవతరగతి పూర్తి అయిన తర్వాత హెూం నుంచి అర్థాంతరంగా వీరిని బయటకు పంపడంతో ఈ అనాథ

పిల్లలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వీళ్లకు అమ్మా నాన్న, నా అనే వారు ఎవరూ లేకపోవడంతో బయట ఉండి తమ చదువులు కొనసాగించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ ఇంటర్ కళాశాల లేకపోవడం వలన పదవ తరగతి తర్వాత చదువులు మధ్యలో ఆపేసి బాల కార్మికులుగా మారడం జరుగుతుంది. వీరి ఆలనాపాలనా చూసే వారు లేకపోవడంతో వీరు రోడ్డున పడే పరిస్థితులు ఉన్నాయి. ఈ పిల్లలు ఇక్కడ పదవ తరగతి చదివిన తర్వాత పై చదువులు చదవడానికి అవకాశం లేకుండా ఉంది. పదవ తరగతి తర్వాత వీరికి వసతి కూడా లేదు. అందువల్ల అక్కడ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి అనాథ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి ప్రభుత్వం ఆదుకోవాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ కోరారు.

పదవ

తరగతి చదివిన తర్వాత పై చదువులు చదవడానికి వియంహెూం లో హాస్టల్ తో కూడిన ఇంటర్, డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విశాలమైన మైదానము కలిగిన చారిత్రక ప్రదేశం ఇది. ఇంటర్, డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలు ప్రారంభించుటకు ఇక్కడ అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్నదన్నారు. ఈ మేరకు వృత్తి విద్యా కోర్సులు కూడా ప్రారంభించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకపోవాలని కోరుతూ ప్రొ కోదండరాం, మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత మధుయాష్కి నీ కలిసి బాలల హక్కుల సంక్షేమ సంఘం (బిహెచ్ఎస్ఎస్) పక్షాన విజ్ఞప్తి చేయడం జరిగిందనీ తెలిపారు.

# ముస్లిం యువత రక్తదానం.




103 యూనిట్ల రక్తం సేకరణ. మిలాద్ ఉన్ నబి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి:**

జిల్లా కేంద్రంలోని మదీనా మసీదులో మర్కజి మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విలాద్ కమిటీ నిర్వాహకులు అన్వర్, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు మాట్లాడుతూ, మర్కజి మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో గడిచిన ఐదు సంవత్సరాల నుండి 650 యూనిట్ల రక్తాన్ని సేకరించి, ముస్లిం యువత మహమ్మద్ ప్రవక్త బోధించిన సేవా, న్యాయం, ధర్మం సామాజిక బాధ్యత విషయాలను అనుసరిస్తున్నారు అనడానికి ఈ రక్తదాన శిబిరాలే నిదర్శనం అని అన్నారు. తోటి వారికి సహాయం చేయాలన్న ఆశయంతో రక్తదానానికి ముందుకు వస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రక్తదాతలందరినీ అభినందించడం జరిగింది.రక్తదాన శిబిరాన్ని ప్రతి సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు ఖదీర్ సమీర్ మర్కజి మిలాద్ కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.రక్తదాతలకు కామారెడ్డి పట్టణ సిఐ నరహరి, ట్రాఫిక్ ఎస్సై మహేష్,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్,ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్,ముస్లిం మత పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.

# నలందలో ఘనంగా "టీచర్స్ డే".


















## ఉపాధ్యాయులు దేశ నిర్మాతలు.

## పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్.




**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, సెప్టెంబర్ 5:**

ఉపాధ్యాయులు కేవలం విద్యావేత్తలు మాత్రమే కాదు అని, వారు దేశ నిర్మాతలనీ నలంద పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్ లు పేర్కొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లిలో గలనలంద హై స్కూల్ లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ అనుభవాలను వెల్లడిస్తూ మాట్లాడారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు కేవలం విద్యావేత్తలు మాత్రమే కాదు అని, వారు దేశ నిర్మాతలు అన్నారు. ఈ రోజున, యువ మనస్సులను పెంపొందించడానికి తమ జీవితాలను అంకితం చేసే వారందరికీ మా ప్రగాఢ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. విద్యా, పాఠ్యేతర మార్గదర్శకత్వంలో వారి అత్యుత్తమ కృషి చేసిన ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

